



# వెంకడి నాదస్వరం

కొన్ని రోజులు క్రితం పాములోడొకడు నా వద్దకు వచ్చాడు. తను వెంకడి బావనని, వెంకడు పామును పట్టుకొంటూ ప్రమాద వశాత్ పాము కాటుతో చనిపోయాడని చెప్పాడు.

కొన్ని రోజులుగా జ్వరంతో నలుగుతున్న వెంకడిలో హుషారు లేకపోయినా, నాగుపామును పట్టుకొనేందుకు వెళ్ళి దాని తలను పట్టుకొనే బదులుగా దాని మెడను పట్టు కొన్నాడట. పాము మెడను వెనక్కి తిప్పి కాటేసినం దున కొన్ని గంటలలోనే వెంకడు చనిపోయాడు.

''అవునోయ్, పాము విషంకు ఔషధమని వేర్లను, తాయెత్తులను, మణి... మొదలైనవాట్నే మాకు అమ్ముతుంటాడు కదా! మరి మీకు పాము కరిస్తే ఔషధిని వేసుకొనేందుకు కుదర్లేదా? అలాగైతే మీ దరిద్రపు వేర్లను కొనుక్కొని మేము ఔషధిగా ఉపయోగించు కొనేందుకు సిద్ధమైతే మా కథేంటి?'' అని అడిగాను.

''మావద్ద ఉన్నవంతా నికార్సైన ఔషధాలే దొరా! దాన్లో మోసం ఏమీలేదు. ఆ ఔషధాల్నుంచే ఎంతో మంది ప్రాణాల్ని కాపాడాముకదా! అయితే పాము రెండు వేళ్ళ సందులో కరిస్తే మాత్రం ఎవరి హస్తవాసి, మంత్రం నుంచి ప్రాణంను నిల్పేది కుదరదు స్వామి. వెంకడికి సరిగా అక్కడే ఆ నాగుపాము కాటేసింది'' అని బదులిచ్చాడతను.

''అయ్యో పాపం... ఇక్కడికి వచ్చినప్పుడల్లా మా ఎస్టేట్‌కు వచ్చి పాముల్ని పడుతుండేవాడు. ఎంత ఘోరం జరిగింది!'' అంటూ దుఃఖాన్ని చూపించాను.

''అతను బేలూరులో చనిపోయాడు. దొరా! పాపం, అతను చనిపోతూ మిమ్మల్ని గుర్తు చేసుకొన్నాడు దొరా'' అంటూ నాలోని కరుణను ఉద్రేకించేందుకు పచ్చి అబద్ధం ఒకదాన్ని నాముందు ఉంచాడు.

చస్తూ నన్ను జ్ఞానకం చేసుకొనేందుకు నేనేమి వెంకడికి ఏకమాత్ర ఆప్తుడ్నేమి అయ్యుండలేదు. మరలా నాచెంతకు వచ్చిన ఈ పాములోడికి వెంకడు జ్ఞాపకం చేసుకొంది నన్నే అని గుర్తైయ్యేది ఎలాగున సాధ్యపడుతది. ఎందుకంటే నేను వీడ్ని చూస్తుంది ఇదే మొదటిసారి.

నేను మీజాతోడైన వెంకడు గుర్తేనా అని ఇతడ్ని అడిగినందునే, నాకు వెండికి పరిచయం ఉందనే సూచన దొరికి, దాన్నే తనకనుకూలంగా ఉపయోగించుకొనేందుకు ఇతను ప్రయత్నిస్తున్నట్లుగా నాకు కనబడింది. ఇతను కొద్దిగా ఖదీమ్‌డే (దొంగోడే) అని తీర్మానించు కొన్నాను.

అయితే సంభాషణల్ని పా్రరంభించిన మీదట ఎలాగైనా ముగించాలి కదా! అందుకని ''అయ్యోపాపం... అయ్యిందేదో అయ్యింది. జరగరానిది జరిగిపోయింది కదా! పాముల్ని పట్టుకొనే వృత్తికి వెళ్తే అపాయం తప్పలేదు కదా... గజ ఈతగాడికి నీళ్ళనుంచే మరణం ప్రాప్తి అవుతడి అన్నట్లుగా వెంకడి సావు పామునుంచే సంభవించింది కదా!'' అన్నాను నేను.

''ఏంటి దొరా... పోతే పోనీ అన్నట్లుగా ఉదాశీనంగా ఉన్నారు. పోయినోడేమో పోయాడు పైకి. చల్లగా కళ్ళను మూసుకొని స్వామి పాదంను చేరాడు. ఇప్పుడు ఇక్కడున్నోళ్ళ పాడేంటి? ఉన్న ఒక్క కూతుర్ని దిక్కులేనిదానిగా అనాథగా చేసి వెళ్ళిపోయాడు పైలోకాలకు. మేమిప్పుడు ఆ పిల్లను చూసుకోవాలి కదా!'' అని అంటున్నాడు విషాదంగా.

వెంకడికి కూతురుంది నాకు గుర్తే లేదు. ఆ పిల్లను చూసిందీ లేదు. ఒకామెను ధర్మపత్నిగా చేసుకొని ఊరూరు తిరిగే దాన్ని మాత్రం చూశాను. అప్పుడెప్పుడో ఒక పసిపాప వాళ్ళ జతగా ఉండేది. పుట్టిన కొన్ని నెలలోపే ఆ పసిపాప చనిపోయిందని వెంకడు నాతో ఒకసారి అన్నాడు.

వెంకడు నిజంగా చనిపోయాడో లేకపోతే వేరెవడో ఆ పేరున ఉన్నోడ్ని గురించి ఇతను చెపుతుఆన్నడో అనే అనుమానం నాలో పుట్టింది. వెంకడు చనిపోయినందుకు నేను బహిరంగంగా సంతాపంను సూచించినందుకే ఇతనునాలో దాగిన దయాగుణంను పెట్టుబడిగా చేసుకొని, నావద్దనుంచి ఏమైనా గిట్టించుకొనేందుకు తయారై ఉన్నాడనేది మాత్రం ఖచ్చితమైంది నాకు.

''వెంకడి ధర్మపత్ని చనిపోయింది మీకు గుర్తేకదా'' అంటూ మళ్ళీ ఇంకొక కరుణాపూరితమైన కట్టుకథను విప్పేందుకు నా ఎదురు పీఠికను వేశాడు. వెంకడు ఉన్నప్పుడే ఎన్నో సంవత్సరాల క్రితమే అతని అర్ధాంగి చనిపోయింది. ఆమె చనిపోయింది ఎన్నో రహస్యమైన ఊహా


తెలుగు అనువాదం: శాఖమూరు రామగోపాల్

కన్నడ మూలం: పూర్ణచంద్ర తేజస్వి

పోహలకు బలం చేకూర్చినవి.

ఇక ఈ వచ్చినోడు మరొక గంట నన్ను తినేస్తాడు అనే దిగులు పుట్టి, ''ఆ... ఆ... గుర్తే, గుర్తే, వదిలేయ్ ఆ కథను. నేను వెంకడ్ని మొదట చూసిందే అతని భార్య శవం పక్కన'' అని న్నాను. ఆమె చనిపోయిన పిమ్మట, వెంకడు మరొకామెను వివాహమాడేందుకు ప్రయత్ని స్తుంది తెల్సులే నాకు.

ఈ మాటలన్నీ చెప్పి మీదటా ఆ ఆసామి నిల్చే ఉన్నాడు. ''పాములేమైనా పట్టుకొంటావా?'' అని అడి గితే, ''నాకు పుంగి (నాదస్వరం) ఊదేందుకు రాదు స్వామి'' అని అన్నాడు.


అయితే మా ఇంటిని వదిలివెళ్ళకుండా నిల్చిన చోటే నిలిచాడదతను. వీడి సాన్నిధ్యం నుంచి ఎలాగైనా చేసి బయటపడాలని నిర్ణయించుకొన్న నాకు తక్షణమే వేరే ఉపాయం తోచక ''ఇప్పుడేమికావాలి నీకు? స్థాణువుగా నిలబడే వున్నావు కదా?'' అని పెద్దగా నోటిని విప్పి అడిగాను.

''ఏమి లేదండి దొరా... మీలాంటోళ్ళ దగ్గర మూడు కాసుల్ని ఆరుకాసుల్ని ఇప్పించుకొని ఆ వెంకడి కూతు రుకు ఒక రవికెను కొందామని అనుకొంటున్నానండి'' అన్నాడు అతను.

## అమ్మ... ఒక పాలపుంత

నాలో ఊహాబీజం మొలకెత్తేనాటికి
నాలుగు స్థంబాల
మాకుటుంబ మందిరంలో
నిలువెత్తు దేవత 'అమ్మ'!
అమ్మ ఆచరణా సూత్రానికి
అలారం మూగబోయేది
అరచి, అరచి గీ పెట్టినా
నిద్రలేవని మా మొద్దు ముఖాలమీద
పేడనీళ్ళ ఛర్నాకోలాతో కొట్టి లేపి
లక్ష్యానిర్దేశం చేస్తూనే
కార్యోన్ముఖురాలయ్యేది 'అమ్మ'
సూర్యోదయం కాకుండానే
మా పెరటి ఆవు - కామధేనువుకు
అమ్మలేని లోటు
తీర్చేదెవరనుకున్నారు?
'అమ్మే!'
ఆ ప్రేమమయి అమృతహస్తం
తన పొదుగు నిమరగానే
చర్మం జలదరించి పాలాక్షతలతో
అమ్మను ఆశీర్వదించేది ఆవు తల్లి
నునుసిగ్గుతో అమ్మ పాలపుంతయ్యై
మెరిసిపోయేది
మోరచాచిన లేగదూడ
గంగడోలును స్పృశించి
నోసటి ముద్దాడి మురిపించి
పాలు తాపించే అమ్మను
మార్దవంగా చూస్తుంటే
అమ్మ ఎవరికైనా అమ్మే
అని ఒళ్ళు ఝల్లుమనేది.
మంచినీటి స్నానంతో
మురికిని తొలగించుకున్న
మంచి ముత్యాల్లా
మురిసిపోతున్న మాతో
అమ్మ కన్నుల్లో
మెరుపుకాంతులు పోటీపడిపోయేవి
ఎర్రని కుంకుమ నుదుట ధరించి
అమ్మ నేర్పిన స్తోత్రాలు వల్లె వేస్తుంటే
వేద పారాయణ చేస్తున్న యజ్ఞవాటికను
తలపించేది పొదరిల్లులాంటి మా యిల్లు
ఆవకాయ ముద్దల్లో
మీగడ తరకలు నంజుతూ
నోటి ముద్దలు అందించే
అమ్మ అన్నపూర్ణను మరిపించేది.
కట్టెలపొయ్యిలో పుల్లల్ని శిక్షిస్తూనే
ముందురోజు గడించిన మా విజ్ఞానాన్ని
ఒడిసిపట్టేది... వాడగొట్టేది
ప్రేమిస్తూ-
అమ్మ దగ్గరకు తీసుకున్నపుడు
అత్తిపత్తిలా పులకిస్తూ
ఆ చల్లని ఒడిలో ఒదిగిపోయినప్పుడు
చెఱుకురసం మామిడిపండు
జుర్రుతున్నట్టే ఉండేది
తప్పు చేస్తే మాత్రం
చేతిలో దండం
కొరకంచై నాట్యమాడేది
ఒంటిమీద పడే
ఆ దెబ్బ కణకణలకన్నా
తుమ్మ ముల్లై గుండెను చీల్చినా
తప్పును ఎండగట్టే అమ్మ మాట
పశ్చాత్తాపాన్ని మిగుల్చుతూ
వెన్నపూస రాసిన గాయంలా
హాయిగా ఉండేది
కష్టంలో వున్న సుఖాన్ని
సుఖంలో వున్న దుఃఖాన్ని
పసితనాన మాకు రాని
పనితనంలోనే నేర్పి
అనుభవదైక వేద్యం చేసేది అమ్మ

52



అది పచ్చి అబద్ధమే! సాయంత్రంకు సరిగ్గా రెండు గ్లాసుల విప్పసారా తాగేందుకే అతను డబ్బును నా నుంచి అడుగుతున్నాడు. అయితే వాడి మాటలన్నీ అబద్ధమే అని అతనిమీద జోరుచేసి తనిఖీ ప్రారంభిస్తే, ఇంకా ఎన్నో గంటలుగా అతడ్నుంచి వచ్చే సంజాయిషిలోని కపటనాకంను చూస్తూ ఉండాల్సి వుంటది.

అందుకని అతను తొలిగిపోతే బాగుండునని తక్షణమే ఒక రూపాయి ఇచ్చాను.అతను పరమానందంతో వెంకడి ఆత్మకు శాంతికోరుతూ నానుంచి వెళ్ళిపోయాడు.

పాములోడైన వెంకడు పాముకాటునుంచి చనిపోయిందాంట్లో నిజం ఉండొచ్చు. ఎందుకంటే నేను అతడ్ని చివరిసారిగా చూసింది ఇప్పటికి మూడు సంవత్సరాల క్రితం కదా!

కరియప్ప, వెంకడు ఎనిమిది మైళ్ళ దూరానుండే 'ఆలదూరు' నుంచి సైకిల్‌పైన డబుల్స్‌గా తొక్కుకొంటూ వచ్చి నాగో తగాదాపడ్డారు. నేను వారిమీద కావాల్సినంతగా రోచకంగా ఏమేమో రాసినందుకు వాళ్ళలో కోపం పుట్టింది.

ఆ ఇద్దరూ చదువుల్ని చదివినోళ్ళుకారు. కరియప్ప బస్‌కని ఎదురుచూస్తూ నిల్చినప్పుడు అతనితోపాటుగా నిలబడ్డ హైస్కూల్ విద్యార్థులు నాచే రచించబడిన 'కర్వాలో' నవలలో కరియప్ప వెంకడి ధర్మపత్నినే ఉంచుకొన్నాడని రాసినదాన్ని అతనితో చెప్పి పకపకా నవ్వారట. ఆ మాటల్నుంచి రేగిపోయిన కరియప్ప వెంకడ్నివ ఎంటేసుకొని 'ఇచారణ (వవిచారణ)' చేసేందుకు ఉదయానే మా ఇంటిముందు ప్రయత్యక్షమయ్యారు.

''ఏమండోయ్ నేను కామాంధుడ్నే కావొచ్చు! నేను మన్మథ పీడితుడ్నే అని అనుకోండి. మొగోడన్న తర్వాత అడుసు (బురద)లో కాలేస్తాను. నీళ్ళు కనబడ్తే కడుక్కొంటాను. అయితే నేనే జాతోడ్ని? వెంకడు ఏ జాతోడు! నన్ను మీరు (ఇంతగా) దిగజారినోడ్నని అనుకొన్నారు కదా'' అంటూ కరియప్ప నామీద పెడబొబ్బల్ని పెట్టాడు.

బహుశః ఇంతకు మునుపెన్నడూ ఏ రచయితకు, అతను సృష్టించిన పాత్రలు ఇలాగున ఏక్‌ధమ్ కథల్నుంచి బయటకు వచ్చి ఇచారణ (విచారణ) చేసియుండలేదని నాకు అనిపిస్తుంది.

నేను కర్వాలో నవలను రచించిన పదిహేను సంవత్సరాల తర్వాత, దాన్ని స్కూల్ విద్యార్థులకు పాఠ్యపుస్తకంగా చేయగా ఆ విద్యార్థులు నోళ్ళనుంచి ఇతని (కరియప్ప) చెవులలో రాసింది, రాయనిది అంతా పూర్తిగా నిండిపోయి, ఆ పాత్రదారులే నావద్దకు వచ్చి పోట్లాటకు దిగుతారనేది నాకు కలలోనైనా, మనస్సులోనైనా వెరవలేదు. వారిమీద ఏదురభిప్రాయం లేని నేను ఇష్టంవచ్చినట్లుగా రాసి వారి మాన మర్యాదల్ని బజారుకు ఈడ్చేందుకు కారణమే లేదు నాలో.

నేను చెడుగా ఏమి రాయలేదని, ఒకవేళ ఏమైనా చెడు రాతలు రాసివుంటే మున్ముందు 'కార్వలో' పునఃముద్రణ పొందేటప్పుడు (జరిగేటప్పుడు) సరిగానే రాసి సరిజేస్తానని చెప్పాను.

వాళ్ళలో నామీద కోపం ఎంత క్షణికంగా ఉందంటే, నేను చెప్పిన ఈ రెండు వాక్యాలకే వాళ్ళలో సమాధానం, సంతృప్తి కలిగి, అదేమి రాసారు మా గురించి అనేది సైతం వాళ్ళు నా నుంచి ఇచారణ (విచారణ)ను చేయలేదు కదా!

వెంకడు నిర్గమిస్తూ (వెళ్ళిపోతూ) ''మీకంతా గుర్తే కదా దొరా... నా జీవితం. దాన్నంతా వివరంగా రాయండి. ఉత్తిగనే ఏమేమో కల్పించుకొని రాయకండి'' అని చెప్పి వెళ్ళిపోయాడు. వెంకడ్ని నేను చూసింది అదే చివరిసారి.

❖ ❖ ❖

వెంకడ్ని నేను మొదటిసారిగా చూసినప్పుడు చుట్టూ పోగైనోళ్ళ దృష్టిలో అతనొక హంతకుడిగా ఉన్నాడు. అతని అర్ధాంగి మైదానంలో వేసుకొన్న అతని గుడారం చెంత చచ్చిపడి ఉంది. దార్లో పోయేవాళ్ళంతా అతని గుడారం వద్ద గుంపుగా చేరియున్నారు.

వెంకడు తన భార్య శవంవద్దకూర్చుని హో అంటూ బోరున విలపిస్తున్నాడు. వెంకడు అప్పట్లో నాకు తెల్వదు. అందుచేత గుంపులోని గోవిందయ్యను ఏమిటి విషయం అని అడిగాను.

నా ప్రశ్నకు అతను ''వెంకడు తన భార్యను ఎవరో ఖూని చేశారని అంటున్నాడు! దరిద్రంతో తుల తూగుతుండే ఈ ఘనందారి మహిళను పట్టపగలు అదీ ఈ సార్వత్రిక మైదానంలో ఎవరు ఎందుకని ఖూనీ చేస్తారో చెప్పండి. ఆమెవద్ద నగలు, నాణాలేమైనా ఉన్నవా?'' అంటూ అతను వాపోయాడు.

''ఖూనీ కాదు ఏమి కాదు! ఇది ఖూని అయితే ఆ శవం వంటిమీద ఒక గుర్తుకైనా గాయం వుండాలి కదా! నిద్ర పోతున్నదానిలాగ పడుకొని వుంది శవం! ఈ లంజా కొడుకే (సూళేమగనే) ఆమె గొంతును పిసికి చంపి, ఇప్పుడు పెడ బొబ్బల్ని పెడుతున్నాడు'' అంటూ పక్కన నించొన్న ఇంకొక వ్యక్తి చెప్పుకుపోసాగాడు.

''అటుచూడండి! వాడిగుడారం అంతా ఆ పాము బుట్టలలో, ఆ జోలి మూటలలో ఎన్నోరకాల పాములున్నవి కదా! వాటిలోనుంచి ఏదైనా పాము బయటకు వచ్చి ఆమెను కరిచిందో ఏమో... దాన్నుంచే ఆమె చనిపోయి వుండొచ్చు'' అంటూ మరొకతను (ఎల్లయ్య) మాటల్ని పొడిగించసాగాడు.

నేను నిల్చిన ఈ చోటునుంచే అతని గుడారంవైపుకు దీక్షగా చూశాను. పెద్ద పాము (ఉంగరం) ఒకటి ఆ గుడారంకు ఆధారంగా పాతిన గూటంకు పెనవేసుకొని

---

51 ఆ అనుభవ చిత్రాలను
మా జీవన సోపానాలను చేస్తూ
మమ్మల్ని బడికి పంపుతున్నప్పుడు
చంద్రుని వదిలిన
నక్షత్రంలా బాధగా అనిపించేది
బడి వదలి గుడికి తిరిగి వచ్చాక
డొక్కలు తడిమి సొట్టలన్నీ నింపేసేది
అసుర సంధ్యవేళ
అలసిసొలసి ఆరుబయట
నులకమంచంపై సేదతీరేవేళ
మాతృభాషలోని మధురిమను
పదాలుగా మార్చి, పద్యాలుగా కూర్చి
నుడికారపు రంగరింపతో
రాగతాళాల మేళవింపతో
పురాణాలు, ఇతిహాసాలు
ప్రబంధాలు, కావ్యాలు, శతకాల
సాహితీ సుగంధాన్ని
మా నరనరాన మర్దించేది
'అమ్మ' భాషలో జీవనదిలా
ప్రవహిస్తూ, ప్రవహింపచేసుకుంటూ
జీవన సేద్యం చేస్తూ
బ్రతుకుతున్న
యీ ఆకుపచ్చని జీవితం
మాకు అమ్మ పెట్టిన
ఆశీస్సుల బిక్ష!
భావితరాలకు సదా శ్రీరామరక్ష!!!

పూర్ణోదయ

పడివుంది నాకు కనబడింది. దానిసైజ్‌ను చూసి ఇది కొండచిలువగా ఉండొచ్చని భావించాను.

అయితే అది కొండచిలువ కాదట. దాసరపాము అని పక్కనున్నోడు తెల్పాడు. ఆ గుడారం లోపలంతా ఈరక మైన యమదూతలులాంటి నూరారు పాముల్ని నింపు కొని ఇప్పటివరకూ అతని భార్య బతికిందే ఒక ఆశ్చర్యంగా నాకు తోచింది.

అయితే అతని భార్య చనిపోయింది ఏవిధంగా అని ఎవరిలోనూ సరైన అభిప్రాయం లేదు. మొత్తానికి మంచి సౌష్ఠవ దేహంతో ఉన్న ఆమె చనిపోయింది మాత్రం నిజం. అక్కడున్న అందరి అభిప్రాయాలలో ఆమె పాము కాటు నుంచో లేకపోతే వెంకడి ఖూనినుంచో చనిపోయి ఉండొచ్చు అనేది ఉంది.

"నేను ఇప్పుడే కదా పట్టణం నుంచి ఇక్కడి వచ్చాను. వచ్చిచూస్తే నా భార్య చనిపోయి ఉంది! నేనెందుకు ఖూని చేస్తాను నా అర్థాంగిని?" అంటూ పేట నుంచి నకు జతగా వచ్చినోడొకడ్ని చూపెట్టాడు. పాము కాటునుంచి చనిపోతే వళ్ళంతా నీలంగా మారిపోతదని, ఈమె చావు పాముకాటు నుంచి కానేకాదని వెంకడు ఘంటాపథంగా చెపుతున్నాడు.

వెంకడు తన అర్థాంగి ఎలాగున చచ్చిందనేందుకు ఎక్కువగా దృష్టిని నిల్పకనే, ఆమె చనిపోయిందని పెద్ద గొంతుతో ఏడుపు రాగాల్ని తీగరాగాల్ని ఆలపిస్తున్న దాని మీదే గమనం పెట్టాడని అక్కడ గుంపుగా ఉన్నోళ్ళందరికీ ఈ ఖూనీకోరే ఆమెను చంపియుండొచ్చనే అనుమానం అతని ప్రవర్తన నుంచి కారణమై ఉంది.

"వీడే చంపియుండొచ్చు! బాగా కొట్టి యుండొచ్చు. ఎక్కడో నవరంధ్రాలలో ఆవేట్లు (దెబ్బలు) తగిలి ఆమె చనిపోయి వుండొచ్చు. అలాగే పడుకోబెట్టి పట్టణంకు వెళ్ళివచ్చి ఇప్పుడు శోకరాగాల్ని పెడ్తున్నాడు. ఆ భాడకోవ్ కళ్ళలో ఒక నీటి బొట్టైనా ఉందటండి! ఉత్తిగనే తన పిపీ (నాదస్వరం)ని తనే ఊదుకొన్నట్లుగా శోకం పెడు తున్నాడు" అంటూ అతని కళ్ళలో నీరు తొణికిసలాడని దాన్నుంచే అతనే ఖూనీ చేఆడనే దానికి ప్రధాన సాక్ష్యంగా చేసి ఎవరో నా పక్కన నిలబినోడితో అంటున్నాడు.

వెంకడి ఏడుపు రాగాలకు కరిగిన అక్కడ గుంపులో ఉన్నోళ్ళంతా తమ జేబుల్నుంచి కొంచెం కొంచెం చిల్లర నాణాల్ని తీసి, "పోనీయండి, ఎంతైన ఆడకూతురు కదా... ఎలాగో చనిపోయింది. అది దుర్మరణమో, హఠాత్

## ఎందుకైనా మంచిది

**బు**ట్టలో బంధించిన బక్క పిట్టలాల్లగే
కుంఇలో పెంచే మర్రి మొక్కలాగే
నేటి పిల్లల గతి!
మీరు పొందిన స్వేచ్ఛ కల్పించరా!
వానలో తడిస్తే జలుబా!
మట్టిలో ఆడితే సూక్ష్మక్రిములా!
ఎందుకిలా!
ప్రకృతిలో పాపం స్నేహం చేయించరూ!!
కోట్లిచ్చి కొందామన్నా
తిరిగి వస్తుందా!
మనిషై పుట్టిన ప్రతి ఒక్కరు
మరచి పోలేరుగా!
ఆ అనుభూతులు!!
చదవడమే ఎదగడమని
ఎదగడమే చదవడమని
ఇష్టంలేని సమయంలోను చదివిస్తూ...
బాధిస్తూ...
బలవంతంగా హాస్టల్లో చేర్పిస్తే
బాధ్యత తీరినట్లేనా!
ఏ జీవి చేస్తుందిలాగా?
కన్నది ఇందుకోసమేనా!
మొగ్గను తెంపి
తడిగుడ్డలో పూయించిన
కర్షణ, మంకరందం అంతంతేగా!
అమ్మ, నాన్నలు లేని ఆనందం
ఎక్కడ దొరుకుతుంది!
కాకిపిల్ల, చేపపిల్ల
కుక్కపిల్ల నక్కపిల్ల
ఏవైనా అంతేగా!
ఏసి రూములో పెంచిన ఏముంది!
ఫాస్ట్‌ఫుడ్స్‌కు అలవాటు చేసి
ఆరోగ్యాన్ని పాడుచేయడమేనా!
కన్నతల్లి వంట ఎంత కమ్మదనమో!
చదువు చదువుమంటూ
విశ్రాంతి లేకుండా చదివిస్తే
మెడలు గుంజవా!
కళ్ళద్దాలు పిలువకుంటాయా!
పుసత్కాల బ్యాగు మోయలేక
మోస్తూ అవస్త కార్మికుడిలా!
వెన్నుపోటు లేవదా!
పోటీ ప్రపంచంలో
తీరిక లేదంటారా!
రెండవ బాల్యం రానే వస్తుంది!
ఎదిగి పిల్లలు రేపు
వృద్ధాశ్రమంలో వుంచితే
మనసు చిల్లులు పడ్డ
మట్టి కుండలా మారదా!
ఎందుకైనా మంచిది
ఎప్పుడైనా ఆలోచించారా!
కనీసం ఇప్పుడైనా ఆలోచించండి!
వంతుకు వంతు తప్పుతదా!
ఉసురు తప్పకా తగులుతుంది.

పెరుకరాజు

మరణమో, సత్ మరణమో ఎవరికి తెలుసు. సరిగా కర్మ కాండ (దవన్)ను నెరవేర్చు. డబ్బులు జనం నుంచి దొరి కినవని వెళ్ళి తాగకు'' అని చెప్తూ తలా కొద్దిగా ఆ డబ్బుల్ని ఇచ్చారు. నేనూ జేబులో ఉన్న చిల్లర ఇచ్చి వెళ్ళిపోయాను.

ఈ వెనకడి ఇతివృత్తం నుంచి వెంకడు మొదటిసారిగా నాతోటకునాదస్వరం ఊది పాముల్ని పట్టుకొంటానని వచ్చి అడిగినప్పుడు అతడ్రి తీవ్ర అనుమానంతో చూశాను. పాములోళ్ళు నాదస్వరంను ఊది పాముల్ని ఆడించేది నేను చూసి ఉన్నా, నాదస్వరం ఊది పాముల్ని పిల్చి వాటిని మైమరపించి పట్టుకొనేదాన్ని నేను చూసింది, నమ్మింది లేదు ఇప్పటిదాకా.

నాదస్వరం ఊది పాముల్ని పిల్చి పట్టుకొంటానని అతను చెప్పినప్పుడు, మొదలు ఇక్కడ్నుంచి వెళ్ళిపో అని గదిరాను. చెవులే లేని పాములు ఇతడి నాదస్వరం లోని పాటలకు వస్తవనేది పక్కాగా అబద్ధమే అనేది నా తర్కంగా ఉంది.

నా ప్రతిక్రియనుంచి (గదిరింపు) నుంచి వెంకడు కొద్దిగానైనా నిరుత్సాహపడలేదు. బహుశః ఎంతోమంది ఎన్నోసార్లు అతడ్ని నాలాగే తిడుతూ గదిరించి వుండొచ్చు. పైపెచ్చు ఇదే అతని పొట్టను నింపే వృత్తి అయినందున అతన సహనం కోల్పోకుండా ఉండే దుంది.

మురికిపట్టి చిరుగులుపడిన తన కోటు జేబునుంచి ఎవరెవరో రాసిన సిఫారస్‌తో ఉన్న సర్టిఫికేట్లను బయటకు తీసి ఎటువంటెటువంటో ఘటసర్పాల్ని పట్టుకొని తను ఆ పెద్దోళ్ళనుంచి ఇనామ్ పొందింది వివరించాడు. అనేక సార్లు ముట్టి మడిచిపెట్టిన ఆ సర్టిఫికెట్లు చీలికపీలికలై ఉన్నవి. వాటిని ఏ పెద్దోళ్ళు రాశారు, ఏమి రాశారు అనేది పరిశీలించేందుకు సాధ్యమే కాదు కదా!

ఆరోజు వెంకడు నాదస్వరం ఊది ఎన్నో పాముల్ని మా ఇంటిప్రక్కనే పట్టుకొన్నాడు. కట్లపాములు, నాగు పాములు, జర్రిపోతులు, మన్నుపాములు... మొదలైన ఐదారు రకాల పాముల్ని పట్టుకొని, వాటి కోరల్ని పీకి, తన బుట్టలో జోలిలో వేసుకొన్నాడు.

ఇంటిపక్కనే ఆకులలముల రాశి అడుగున, పూల కుండీల మాటున దాగి యున్న పాముల తోకల్ని బయ టకు గుంజుతూ తన విద్యను ప్రదర్శిస్తున్న దాన్ని చూసి నేను కంగారైయ్యాను. ఎంత అపాయకరమైన సన్నివేశా లలో నేను కాపురం చేస్తున్నదాన్ని ఆలోచించి అతడ్ని (వెంకడ్ని) అప్పుడప్పుడూ వచ్చి ఇక్కడుండే పాముల్ని పట్టుకొని వెళ్ళు మహాశయా అని చెప్పాను.

నాకళ్ళకు ఒకే ఒక రోజు కనబడని ఈ భయంకర విషనాగులు అక్కడ ఎలాగున దాగియున్నవోనని ఆశ్చర్య పడ్డాను.

ఖూనీకోరుగా మొదట్లో కనబడిన వెంకడు, ఇప్పుడు నా జీవరక్షకుడిగా కనబడుతున్నాడు.

నాదస్వరం ఊది పాముల్ని పట్టిన వెంకడి చమత్కా రంను ఒక అద్భుతం చూసినోడిలాగ నేను ఇతరులకు తెలిపినప్పుడు విన్న నా మిత్రులు ఒకరొకరిగా ఒకొక రీతిలో అనుమానాల్ని నా తలలోనాటి, ఆ నా నమ్మకాల మాటల్ని తేలికగా కొట్టిపారేశారు.

''ఛూ... ఛూ... దొంగ ముండాకొడుకు! మీవద్ద డబ్బును గుంజేందుకు ఇదంతా కనికట్టు చేశాడు. మా వద్దకు వచ్చి ఊదమనండి ఆ నాదస్వరంను'' అంటూ మల్లయ్య పటేల్ వెంకడి చమత్కారంను తిట్టాడు.

''కనికట్టు అంటే ఏమిటి మల్లయ్య పటేలా...? అతను పాముల్ని పట్టుకొంది నేను నాకంటితోనే చూశాను కదా...'' అన్నాను నేను.

''కనికట్టు అంటే మరేమి లేదు. నాదస్వరం ఊదుతూ మాయచేస్తాడు. మీ కంటికి అతని చేతిలో ఉన్న అతని తలపంచె, చెట్టులతలు, పగ్గం (తాడు) అన్నీ పాము లాగనే కనబడుతవి. అంతే మరి'' అన్నాడతను.

మల్లయ్య పటేల్ చెపుతున్న మాటలలోని అర్థం ఏమిటంటే వెంకడు నాలో తాత్కాలికంగా (టెంపర రీగా)మతిభ్రమణ చేసినట్టుగా ఆ మాటలలోని అర్థం అదిగా ఉంది.

ఏదో ఊర్లో ఇలాగే పాముల్ని పట్టేందుకు వెళ్ళి, కనికట్టుచేసి ఆ మీదట యజమాని డబ్బును ఇవ్వ నందున ఆ పాములోడు ఆ కనికట్టును ఉపసంహరించుకోలేదట. ఆ యజమానికి కళ్ళలో పడిన లతలు, తీగలు, త్రాళ్ళు... అన్నీ పాము తరహాగా కనబడినవట. చివరికి ఆ పాము

## పాఠశాలలను పెంచండి

పాఠశాలలను పెంచండి
ఉన్న గుళ్ళు యిక చాలండి
గుడిలో కన్నా బడింలోనే మన
మెదగగలమని చాటండి
పెద్దల పిల్లలు చేరని బడులు
దుస్థితిలో మన ప్రభుత్వ చేతలు
అయోమయంగా చదివే చదువులు
టీచర్లకు ఎల్లప్పుడు కొరతలు
పిల్లలు బడులకు వచ్చేలాగా
డ్రాపొట్లను తగ్గించేలాగా
నిరక్షరాస్యత తొలగేలాగా
అక్షరాస్యులై వెలిగేలాగా
ఉచిత విద్య నిర్భంధంచేసి
కొత్తపద్ధతులు నేర్చి నేర్పి
నవభారత పౌరుల మదిలో
జ్ఞానజ్యోతిని వెలగగజేసి
ప్రభుత్వమిందుకు నడుం బిగించి
అసమానతలను అనాదరించి
అవరోధాలను ఎదిరించి
అందరికి విద్యనందించాలి
చదువుల తలపులు ప్రతిమది పొలమున
శల పూవులు పూయించేలా
చదువుల మర్మం బాలల హృదయం
గ్రహించి పైపైకెదిగేలాగా
తెలుగు భాష ప్రాముఖ్యం చెప్పి
మాతృభాష లాభాలను మప్పి
ప్రాధమిక విద్య పునాది కావున
దానిని పైకెదిగేదిగ చేసి
పాఠశాలలను పెంచండి
ఉన్న గుళ్ళు యిక చాలండి
గుడిలో కన్నా బడిలోనే మన
మెదగగలమని చాటండి.

మాధవీ సనారా



అనకాపల్లిలో జరిగిన నానీల సదస్సులో పురస్కారాలు అందుకొన్న రఘు, బ్రహ్మాజీ, సనారా, విజయలక్ష్మీ, పుష్పాదేవి, నలిమెల భాస్కర్ తదితరులు.

లోడ్ని మరలా ఎలాగో బ్రతిమాలుకొని, న్యాయంగా అతనికి ఇవ్వాల్సిన రొక్కంను ఇచ్చిన మీదటే ఆ కనికట్టు తనకితానే అదృశ్యమైపోయిందట.

''సాకిన పాముల్ని అతను (పాములోడు) తెచ్చి మొదటే మీ ఇంటిదగ్గర ఎవరికీ గుర్తురాకుండా వదుల్తాడు. ఆ తర్వాత నాదస్వరం ఊది వాట్ని పట్టుకొంటాడు. అడవిలోని పాములు మనుషులు పిలిస్తే, నాదస్వరం ఊదితే ఎక్కడ్నుంచైనా వచ్చి తమ కోరల్ని పీకించుకొంటవా? కడుపునింపుకొనేందుకు వీటన్నిట్నీ ఒక మాయదారి ఆటలాగ అతను ప్రదర్శిస్తాడు'' అని అన్నాడు మరొకతను.

''అతను నడుంకు పాముల్ని బెల్ట్‌లాగ చుట్టుకొంటాడట. నాదస్వరం ఊదుతూ మీరు అటూ ఇటూ చూస్తున్నప్పుడు మెల్లగా వాట్ని వదిలి ఆ తర్వాత పట్టుకొంటాడట. మీరేమైనా అతని వంటిని, చేతుల్ని, నడుంను ముట్టి చూసి పరీక్షించారా?'' అన్నాడు మరొకతను.

''ఏమిటిసార్... మీలాంటి ఎడ్యుకేటెడ్ పర్సన్, విచారవాది, సైంటిఫిక్‌గా ఆలోచిస్తుండేవారు, ధర్మస్థళకు వెళ్ళి తలను గొరిగించుకొనేవాళ్ళను అపహాస్యం చేస్తుండే మీరే ఇలాగున మోసపోతే ఇక మాలాంటి పల్లెటూరోళ్ళు మంత్రం, తంత్రం, దెయ్యం, దేవుడు... మొదలైనవాటిని నమ్మే దాంట్లో ఆశ్చర్యపడేదేమి ఉండదులెండి. పాము సంగీతంను విని దగ్గరకు వస్తది అని అతను చెప్తే మీరు నమ్మరు కదా! పాముకు వినేందుకు చెవులు ఉండవు అనే సింపుల్ ఫ్యాక్ట్ మీకు తెల్వదా?'' అని కేంద్ర ప్రభుత్వ సుగంధద్రవ్యాల (స్పైసెస్ బోర్డ్) సంశోధన కేంద్రంలో ఉద్యోగాల్ని చేస్తున్న సైంటిస్ట్ మిత్రులందరూ సామూహికంగా నన్ను గేలి చేయసాగారు.

మొత్తానికి నేను వెంకడి విచారం ఎత్తినప్పుడల్లా, నా మిత్రులు నేను మతాంతరంకు వశమైనోడిలాగ పరిగణించి నన్ను విమర్శించసాగారు.

నన్ను పరివర్తన చేసిన వెంకడు మూఢనమ్మకాలకు అధినాయకుడిగా నా మిత్రులకు కనబడుతున్నాడు ఇప్పుడు.

నాలో అప్పటిదాకా మా ఇంటివద్ద ఆ భీకర విష సర్పాల్ని పట్టుకొని మా కుటుంబంను దుర్మరణం నుంచి రక్షించాడు కదా అని వెంకడిమీద ఉన్న కృతజ్ఞత అంతా వీళ్ళు (మిత్రులు) నాటుతున్న, విత్తుతున్న సంశయాల నుంచి నిదానంగా కరిగిపోవసాగింది. వెంకడి చురుకు మాటలు, నడవడిక, చలాకితనం గమనించిన నాకు ఇప్పుడతను మోసగాడిగా అయ్యుండొచ్చని అనిపించసాగింది.

నాగుపామును పట్టే ఒక రూపాయి, ఇతర పాముల్ని పడితే ఎనిమిది అణాలని బేరం కుదుర్చుకొని నా నుంచి ఐదారు రూపాయల్ని గుంజాడు అతను. డబ్బు పోయినందుకు నాకేమి దిగులు లేదు. అయితే నాకు మంకు బూదిని పులిమి మోసం చేశాడు కదా అనేది నా మనస్సులో వేధించసాగింది.

వెంకడు తన ఉదర పోషణ నిమిత్తం నావద్దకు వచ్చి పాముల్ని పట్టి వెళ్ళింది నిదానంగా నాలో అనేక రకాల తాత్విక సమస్యల్ని రేగించింది.

మరొకసారి అతను ఇటువైపుకు ముఖం చూపెడితే, అతని కనికట్టు విద్యను బయటపడేసి, అతనిమీద ఊసి ఒక పైసా సైతం ఇవ్వకుండా పారద్రోలాలని నిర్ణయించాను. అతడ్ని ఏ విధంలో పరీక్షకు గురిచేయాలని కీటకాలమీద శాస్త్రజ్ఞుడైన నా స్నేహితుడు ఇసర్దప్ప వద్ద సమాలోచన చేశాను.

నాకు ముఖ్యంగా కనికట్టు చేసి మతిభ్రాంతిని కలగజేస్తే ఎలాగున కనుగొనేదుంటదనే చింత నాలో ఉంది. అతను పామును పట్టుకొనేటప్పుడు ఫోటో తీయాలని, మనుషుల కళ్ళకు వశీకరణ మాయను చేసినా, కెమేరా లెన్స్‌లకు మోసం చేసేందుకు సాధ్యంకాదని తీర్మానించాను.

అయితే వెంకడు ఎన్నోరోజుల (నెలల) వరకూ మావద్దకురానేలేదు. 'మూడిగెరె' (చిక్కమగళూరు జిల్లాలోని తాలూకా కేంద్రం)లోని చిన్న మైదానంలో అతను వేసుకొన్న గుడారం మాయమైంది. అతను వేరే క్కడో తిరిగేందుకు వెళ్ళియుండొచ్చని ఊహించాను.

ఈ పాములోళ్ళే అంత! ఒకచోట స్థిరంగా ఉండకనే కర్నాటక మొత్తం ఎక్కడెక్కడో సంచార జీవులుగా తిరుగుతుంటారు. నాకు ఈ పదిహేను సంవత్సరాల అవధిలో అతను ధారవాడ, హరిహర, రాయచూరు, హుణసూరు, హొళెనరసీపుర మొదలైె చోట్ల తిరుగుతుండేది కనబడింది.

ఇప్పుడు మరొకామెను పెళ్ళిచేసుకొనేందుకు ఆలోచిస్తున్న అతనికి ఎవరైనా అతని కులంకు చెందిన వాళ్ళను వెతుక్కొని పోయేదుంది కదా! సరైన అడ్రస్‌లు లేని తన జాతోళ్లను ఎలాగున వెతుకుతాడో ఏమో!

నేను అతని మోసంను బయటపెట్టేందుకు ఎదురు చూస్తున్నప్పుడు ఒకసారి అతను నాకు సకలేశపురంలో కనబడ్డాడు.

రోడ్ ప్రక్క ఏవేవో చెట్ల మూలికల్ని రాశిగా పోసుకొని గట్టి, తామర, చెమటగుల్లలు, తేలు, పాము కాట్లుకు ఇవే ప్రధాన వనమూలికలు అనే మాటల్ని ఒత్తిపలుకుతూ అమ్ముతున్న అతని చెంత శుభ్రపరచిన పాము చర్మాలు బారుగా వేలాడదీసియున్నవి. విదేశి యాత్రికులు ఎవరైనా అతని వద్దకు చేరితేనే మాత్రం ఆ చర్మాలుకు గిరాకి ఉంటుంది.

అతని పక్కనే దాసరపాము పెద్ద మూటలాగ చుట్టుకొని పడివుంది. అద్వైతే ఏమి కదలకనే నిర్జీవ జంతువులాగ కనబడుతుంది. దాని చుట్లు లోపలినుంచి బయటకు తొంగిచూస్తున్న దాని తల చివర్న అప్పుడప్పుడు మెరుపు

లాగ బయటకు చాపుతున్న దాని చీలిక నాలిక నుంచే అది సజీవంగా ఉందనే సంకేతం తెలిసివస్తుంది. నాకు నాదస్వరం ఊదితే అదేమి తలను ఆడించే పాములాగ కనబడలేదు.

ఈ మొద్దుప్రాణిని కేవలం జనంను ఆకర్షించేందుకు మాత్రమే వెంకడు తన వద్ద అట్టిపెట్టుకొన్నట్లుగా కనబడుతుంది. దాన్ని చూసేందుకని వచ్చినోళ్ళందరికీ ఇతను ఏవేవో మాటల్ని చెప్పి వాళ్ళకు ఆ గిడ మూలికల్ని అమ్మేందుకు ప్రయత్నిస్తున్నాడు.

నేను అతనున్న గుంపు వద్దకు వెళ్ళలేదు. సమీపంకు వెళ్తే ఏదో ఒకదాన్ని చెప్పి, అమ్మి, డబ్బులు గుంజేందుకు సిద్ధమౌతాడు. అందరి ముందు చౌకాశి, వాగ్వాదం మొదలైనవి చేసేది నాకు ఇష్టంలేదు. అతను పాముల్ని పట్టే మోసం గురించి అందరి ముందు తిట్టామని నాలుకు అతురుపడుతున్నా, దాన్ని ఆపుకొని నిధానించాను యోగిలాగ.

వెంకడ్ని దూరంనుంచి చూసినప్పుడు అయ్యోపాపం అని అనిపించింది. నాగరికత విజృంభిస్తూ వెంకడి కులవృత్తిని, చేతిపనుల్ని నిధానంగా నిరుపయోగం చేసింది. గవర్నమెంట్ పాము చర్మాల్ని ఎగుమతి చేసేది నిషేధించిన మీదట వెంకడి పాము చర్మాలకు డబ్బు దొరకట్లేదు. అతనివద్ద దొరికే అపురూపమైన చక్రాణివేర్లు, చిత్రమూల వేర్లు, సర్పగంధి, అళలేకాయలు... ఇంగ్లీష్ (అలోపతి) ఔషధాల ఎదురు గిరాకిని పోగొట్టుకొన్నవి. మొదట్లోలాగ కుందేళ్ళను, కౌజుపిట్టల్ని, అడవి బాతుల్ని, ముళ్ళపందుల్ని వేటాడేందుకు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అతనికి అవకాశం ఇవ్వట్లేదు.

ధోరణిలోని మార్పులు నా మాటల దూకుడు నుంచే గుర్తైంది.

''నువ్వు మెడలో వేరెక్కడో పట్టుకొన్న పాముల్ని తెచ్చి, వాటిని మా ఇంటి చెంతే వదిలి మళ్ళా పట్టుకొంటున్నావు అని నేనంటే ఆ నా మాటలలో అసత్యమేది లేదు. నా కళ్ళకు ఒకే ఒకరోజైనా కనబడని అన్ని పాముల్ని నువ్వు పట్టుకొంది ఎలాగో నాకు చెప్పు?'' అంటూ దభాయించాను.

''ఎప్పుడు ఎలాగున దొరా... నేను మీ ఇంటి చెంత ఆ పాముల్ని దాబెట్టేందుకు వచ్చింది? రాత్రే తీసుకొని వచ్చి వాటిని మీ ఇంటిముందే వదిలివెళ్తే, అవి సూర్యుడు ఉదయించే వరకూ నా కోసం కాచుకొని ఉంటవా? ఇప్పుడు నా బుట్టలోపల రెండు నాగుపాములున్నవి. రామలక్ష్మమ్మ గారితోటలో నిన్న పట్టుకొన్నాను. వాటిని ఇప్పుడు వదిలి నాదస్వరం ఊదుతాను. మీరే చూడండి! నాదస్వరం శబ్దంను వినకుంటే అవి అడవిలోకి పారిపోతవి తప్పితే నా చెంతకు వచ్చేది లేదు'' అని చెప్తూ బుట్టలోపల దాచిన పాముల్ని వదిలేసి నాదస్వరం ఊదాడు.

అవి అటు ఇటు బుసగొడుతూ పరారైయ్యేందుకు ప్రయత్నిస్తున్నవి. అవి ఎక్కడైనా తప్పించుకొనిపోతే మున్ముందు నాకే కష్టం కలిగించొచ్చని, నేనే వాటిని పట్టుకొని బుట్టలో భద్రంగా దాబెట్టమని అరిచాను.

''నువ్వు మా మల్లయ్య పటేల్ చెప్పినట్లుగా కనికట్టు చేసి మమ్మల్ని మైమరపిస్తావ్... అంతే కదా!'' అన్నాను నేను.

''మల్లయ్య పటేల్ చెప్పిండా? వారికేమి దొరా మాట్లాడేందుకుఏ అడ్డు అదుపు వుంటది? మీ ఒక్కరివద్దే కాద... అందరివద్దా అలాగే చెపుతున్నారు వారు. కనికట్టు, మాయలు గుర్తైతే పాముల్ని పట్టి మీవద్ద బికరోడిగా చేతిని చాపేందుంటదా నాకు? మాయల్ని, కనికట్టును చేసి బోలెడంత డబ్బు మూటను కూడగట్టుకొని నాజోలి మూటలో వేసుకొన్నాను అన్నట్లుగా మాట్లాడుతున్నారు కదా మీరు! ఆ మల్లయ్య పటేల్ మాటల్ని విని ఉత్తిగ ఉత్తిగనే నామీద ఎగిరిపడకండి'' అన్నాడతను విషాదంగా.

''మరైతే పాముకు చెవులు ఎక్కడుంటవో చూపించు. చెవులే లేకుండా ఉన్న ప్రాణికి, నీ సంగీత సుధాంబుదిని విని నీ చెంతుకు వస్తదా?'' అని అన్నాను మళ్ళీ.

''అది కాదు దొరా... మనలాగే చెవులు లేకున్నా శబ్దాల్ని వినలేవా పాములు? అలాగైతే మనలాగే కాళ్ళు లేవు కదా పాముకు! అలాగని అవి తిరిగేందుకు కుదరట్లేదా దొరా...? ఇదంతట్నీ ఆపైనున్నోడు (భగవంతుడు) చేసే విచిత్రం దొరా. ఎంతో చదివిన, జ్ఞానం పొందిన మీరే పల్లెజనంలాగ మాట్లాడితే ఎలా దొరా...!''

నా సైంటిస్ట్ మిత్రులందరూ నావద్ద ఎత్తిన సందేహాలన్నిటికి చటపటగా కచ్చితంగా తనదే అయిన విజ్ఞాన రీతిలో వెంకడు జవాబుల్ని చెపుతున్నాడు. మొత్తానికి నా సైంటిస్ట్ మిత్రులు మరియు వెంకడి నడుమ అడకత్తిరలో చిక్కుకున్న వక్కలాగ మూడుడ్డినోడ్ని నేనే కదా! ఈ రెండు వర్గాల మనుషులూ నన్ను పల్లెటూరోడి లాగ మాట్లాడుతున్నారని గేలిచేశారు కదా!

వెంకడివద్ద నాదం చేసి తర్కంతో అతడ్ని ఓడించేది సాధ్యంకాదని అనిపించింది. అతను పామును పట్టుకొంటున్నప్పుడే అతని మోసంను బహిరంగ పర్చాలి తప్పితే నా మాటల వాదంలోని విధానం నుంచి సరికాదని (కుదర్దని) తీర్మానించుకొన్నాను.

మాయలు, మంత్రాలు, తంత్రాలు ఇతనికేమైనా గుర్తున్నవా? మాటలతో నన్ను మైమరపిస్తున్నాడు. ఏమైనా కానీ... ఇతని మాటలు చలాకీతనం నుంచి నేను మోహవిహశుడ్ని కారాదని తీర్మానం చేసుకొని మొదటే నేను రూపొందించుకొన్న ముందస్తు పరీక్షలన్నిట్నీ అతనిమీద ప్రయోగించాను. అతని నడుంలో పాముల్ని

## మనుగడ - మానవత్వం

పర్యావరణానికి కాలుష్యంలా
మనిషి మనసుకు క్రమ్మిన
అక్రమార్జనల నేపథ్యంతో
మానవత్వం కలుషితమవుతునే వుంది
గతి తప్పిన ఋతువుల్లా
త్రికణ శుద్ధిని కోల్పోయిన మనిషితనం
మంచికి మనుగడ ప్రశ్నార్థకమై
మూగబోయి నిలుస్తోంది
కారడివిలో దారి తప్పిన చందంగా
ఎక్కడో ఒక్క నిజాయితీ వికసించినా
సౌరుభం అడవిగాచిన వెన్నెల చందమై
త్రెంచబడి తుదకు
తెరమరుగువుతునే వుంది
అక్రమాలు మాత్రం
ఆకాశ హర్మ్యాల్లో విహరిస్తూ
తులతూగుతున్నై
రాచరికపు మర్యాదలతో
నీతిశాస్త్రాలు ఉపన్యాసాలే
దిశకు పరిమితం కాకుండా
ధనాపేక్షకు దారితీసే ఆచరణకు కళ్ళెంవేసి
పరోపకరా రహదారిలో జీవితాల్ని
నడపిననాడే
కలుగుతుంది స్వాతంత్ర్యదేశంలో
మనిషి మానవత్వానికి మనుగడ

దేవయజనం కృష్ణమాచార్యులు

చుట్టి దాబెట్టుకొన్నాడేమోనని పరీక్షించాను. ఎంతెంతవో అయిన వేర్లను మూటగాకట్టుకొని నడుంవద్ద దాబెట్టు కొన్నాడు తప్పితే మరిక ఏపాము కనబడలేదు అతని నడుంన.

"మీకంతగా అనుమానం ఉంటే పంచె (దోవతి)ను విప్పి కావాలంటే ఉత్తిగా గోచినుంచే పాముల్ని పట్టుకొం టాను" అన్నాడతను.

నాదస్వర వాద్యంను వెంకడు బయటకు తీసి, నోటివద్ద ఊదేందుకు పెట్టుకొన్నప్పుడు, "దీన్ని ఎవరు ఊదినా పాములు వస్తవా? లేకపోతే నువ్వు ఊదితేనే మాత్రం అవి వస్తవా?" అని అడిగారు.

"దీన్ని ఎవరు ఊదినా పాము వస్తవి దొరా... అయితే దాన్ని కనుగొని పట్టుకొనేందుకు మాత్రం భలే చురుకు బుద్ధి, కళ్ళు ఉండాలి ఊదినోడిలో. అవెక్కడో కసువు లోనో, సందులమాటునో తలను బయటపెట్టి చూసి అలాగై వాపసై పారిపోతివి.

హాసన్ (జిల్లా కేంద్ర పట్టణం) లోని సినిమా టాకీస్‌లో 'నాగిన్' సినిమా ప్రదర్శిస్తున్న ప్పుడు, ఆ సినిమాలో నాదస్వరం ఊదుతూ, ఆ వాద్యం నుంచే రా... రా... నాగరాజ అని దాన్ని పిలుస్తాము. ఇక్కడ పిల్లాజెల్లా ఉన్నారు, మహిళలున్నారు, రైతు బాంధవులు ఉన్నారు, ఎంతోమంది సందడి సందడిగా తిరుగుతున్నారు. నువ్వి క్కడ ఎల్లప్పుడూ తిష్టవేస్తే (మకాం వేస్తే) ఎన్నో కష్టాలు జనానికి కలుగుతవి.

ఇక్కడ ఉండేది వద్దు. రా... రా... నావద్దకు. నీకు అడవి బాతుల గుడ్లను మింగిస్తాను. మేకపాలు పోస్తాను. చిన్న చిన్న కోడిపిల్లల్ని నీకని వదుల్తాను. నువ్విక్కడుండేది నీ క్షేమంకు మంచిదికాదు. రా... రా... శీఘ్రంగా... అని ఎన్నో బూటకపు పలికి, దాన్నినమ్మించి నావద్దకు పిలి పించుకొంటాను నాదస్వరం నుంచి. నా చెంతకు చేరిన తక్షణమే పట్టుకొని వాటి కోరల్ని పీకి నా బుట్టలో పడేస్తాను" అంటూ రాగబద్ధంగా, సుశ్రావ్యంగా నాదం లోని శైలి నుంచే పాముల్ని పిలుస్తున్నదాన్ని అతను ప్రత్య క్షంగా నాకు చూపించాడు.

నేను ఎత్తుతున్న ఆక్షేపణలకు వెంకడు నిర్గళంగా (తడుముకోకుండా) జవాబుల్ని చెప్పుంది చూస్తే ఇవన్నీ

## జీవితం

కొందరికి కల మరికొందరికి వ్యాపారం
కొందరికి సంతోషం మరికొందరికి దుఃఖం
కొందరికి స్వార్థం మరికొందరికి సమస్య
కొందరికి అదృష్టం మరికొందరికి దురదృష్టం
ఇలా...
ఎలా నిర్వచిద్దామన్నా చాలని వయసు
అయినా ఏదో చెప్పాలనీ...
మనిషి అడుగడుగునా చేసే
జీవన పోరాటంలో...
కనుమరుగవుతున్న మానవీయ విలువలు
మనిషి మనుగడను దిగజారుస్తూ
ప్రశ్నార్థకం చేస్తుంటే...
మంచి మంచులా కరిగిపోతూ...
చెడు
ఎప్పటికీ కరగని కఠిన శిలలా...!
మారుతున్న ఆలోచనలు
మారని జీవితాలు
పెరుగుతున్న ఆశలూ,
పెంచుకోలేని ఆప్యాయతలూ...
మమతానురాగాలకు దూరంగా పెంచి
మనీతో తప్ప మనసుతో ఆలోచించలేని
తల్లిదండ్రులు ఒకవైపు
జీవితమనే సమరాంగణంలో పోరాడలేక
స్వార్థాన్ని పెట్టుబడిగా పెట్టి బ్రతుకుతున్న
తోబుట్టువులు మరోవైపు
చుట్టూ వుండే అవకాశవాదులు
ఈర్ష్యా ద్వేషాలతో మరింత
బాధను పెంచే స్నేహితులు
వీటన్నింటి మధ్య మనసు
చంపుకొని బ్రతకలేని దీనస్థితి
ఏదో తీరని బాధ మనసుని తొలిచేస్తుంటే...
ఆలోచనా సముద్రంలో
మునిగి తేలినా
తేలని సమస్యల సందోహం
గమ్యం తెలియని నావలా...
సంద్రం నడుమ ఒంటరిగా...
కన్నీళ్ళ సుడిగుండాలు
పెనుతుఫానులా చుట్టుముట్టేస్తుంటే...
ఇదని చెప్పలేని బాధ, వేదన
ఆత్రం, ఆవేశం లీనమై కలిసేవేళ
గమ్యం చేరుకోవాలన్న ఆరాటం
బ్రతుకు ఆటుపోటుల మధ్య పోరాటం
ఏదో సాధించాలన్న తపన
అప్పుడప్పుడూ సంశయం
అయినప్పటికీ కొద్దిమంది
మంచి మనసుల ఆత్మీయతల మధ్య
ఆత్మవిశ్వాసమనే నిచ్చెనపై
ఒక్కో మెట్టు ఎక్కుతూ...
నిరాశల వలయంలో
కూరుకుపోకుండా
నిరంతరం ఉవ్వెత్తున ఎగసిపడే కెరటంలా...
ఎదురైన విమర్శలే
విజయానికి నాందిగా
విశ్వంలో వెలిగే
మరో విజేతవు నువ్వే.

డమాముల గాయత్రి

అతనికి తేలికగా ఉన్న మామూలు ప్రశ్నలన్నట్లుగా రావచ్చు. నేను అడుగుతున్న వాటన్నిటికి సరైన జవాబుల్నే ఇస్తున్నాడు.

అదెలాగో మా మిత్రులు... మూఢ నమ్మకాలికి, వెంకడికి సంబంధం కల్పించినందున నేను అతడ్ని మోసగాడే (మాయలోడే) అని రుజువు చేయాల్సిన అనివార్యతకు లోబడినాను. అతిజూన జవాబుల్ని వింటుంటే ఇతనెంతో ఘటికుడిగా అనిపిస్తుంది తప్పితే, ఇతను నాదస్వరం ఊది నిజంగా పాముల్ని పట్టగలడా అనేది నాలో మెరవనే లేదు.

వెంకడు నాదస్వరం ఊదుతుంటే మారడ్ని, ప్యారడ్ని పిల్చి చెరోవైపు వెంకడికి కాపలాగ నిలబెట్టి, అతని నాదస్వర సంగీతంకు నిజంగా పాము వస్తదో, లేకపోతే ఏమైనా మోసం జరుగుతదేమో అనేవాటిని ఏకాగ్రదృష్టితో చూడండని నావాళ్ళకు ఆజ్ఞల్ని జారీచేశాను.

నేను ఇంతే వట్టంలో ముందస్తు జాగ్రత్తల్ని చేసుకొన్నందున పోయిన సారిలాగ సులభంగా ఈసారి వెంకడు మోసం చేసేది సాధ్యంకాదని, వీడి దొంగాట బయటపడుతదని, ఒకవేళ కుదరకపోతే ఇతను పామును పట్టకనే వెనుదిరిగిపోయేదుంటదని నేను ఊహించాను.

వెంకడు అటు ఇటు దిక్కులకు, ఉపదిక్కులవైపుకు నాదస్వర వాద్యంను ఊదుతూ కొద్దిసేపైన పిమ్మట ఒకే దిక్కువైపుకు ఊదసాగాడు.

''ఏమోయ్...! ఎక్కడ్నుంచి ఒక పామైనా రావట్లేదు కదా?'' అని ఏడిపించాను.

''ఇక్కడెక్కడో ఒక పాము ఉంది దొరా! నాదస్వర వాద్యం ఉద్రేకం చెబుతుంది. అయినా నాగరాజు ఎందుకో బయటకు వస్తనేలేడు'' అన్నాడు వెంకడు ఆయాసపడుతూ.

''ఎలా గుర్తొతుంది నీకు?''

''పాము ఉండుంటే నాదస్వర వాదయలోని ఒక కన్ను కట్టుతది దొరా. ఊదుతుంటే ఆ వాద్యంలోని విశేషత (గొప్పదనం) మాకు గుర్తొతదిలే'' అన్నాడతను.

నాదస్వర వాద్యంను ఊదేందుకు రాని నాకు దాన్లోని (వాద్యంలోని) ఒక కన్ను కట్టుతది అంటే ఏమిటనేది గుర్తుకాలేదు. వెంకడు మరలా అదే దిక్కుకు నాదస్వరం ఊదాడు. మేము ముగ్గురం ఒక ఆకు కదిలినా గమనం పెట్టుకొని పరీక్షిస్తూ అతని చుట్టూ జాగ్రత్తగా కాపలా కాస్తున్నాము. ఈసారి వెంకడి మోసమంతా బట్టబయలౌతదని మేము ఖుషీగా ఉన్నాం.

అంతలో, ''అయ్యయ్యో దొరా... ఇటువైపుకు రండి! చూడండి జాగ్రత్తగా... మీ కాళ్ళచెంతే పాము. నాగుపాము!'' అంటూ వెంకడు గావుకేక పెట్టాడు. నేను విస్తుపోయి వెంకడివైపు దూకాను.

''అయ్యయ్యయ్యో'' అని అరుస్తూ ప్యారడు ఎంతో దూరంకు పరిగెత్తాడు. నేను నిల్చిన చోటునుంచి ఒకే ఒక గజం దూరంలో ఆరు అడుగుల పొడవుతో ఉన్న గోధుమ వర్ణం నాగుపాము ఒకటి నేను ఎగిరి దూకినందున అది బుస్ అంటూ పడగ విప్పింది.

''శివశివా... ఎంతపని జరిగింది దొరా! ఎక్కడైనా మీ శరీరం మీద కాటేస్తే ఏంటి ముందు కథ? కనికట్టు అని అన్నారు కదా... ఆ మాటల్నే విని నిజమో అబద్ధమో చూపెడతానని మీ కాళ్ళచెంతకే వచ్చాడు కదానాగరాజు! అయ్యిందేదో అయ్యిందిలే... నేనుండగా మీరు భయపడేదిలేదు'' అంటూ మా భయంలోని గలిబిలిని చూసి వ్యంగ్యంగా మాట్లాడుతున్నట్లుగా నాటకీయంగా మాట్లాడాడు.

నాకు జరిగిందేమిటో అర్థంకావట్లేదు. మేము ముగ్గురం కళ్ళలో వత్తులు వేసుకొని చూస్తుంటే ఎలాగున ఆ నాగుపాము నా కాళ్ళచెంత పడియున్న ఆకులలములలో ఎట్లా అవతరించిందోనని యోచించసాగాను.

''జాగ్రత్తగా చూడండిరో అని నిలబెడితే... ఇదేనా మీరు చూసింది'' అని మారడ్ని, ప్యారడ్ని తిట్టాను.

''మేము పాము రావొచ్చేమోనని అడవివైపు చూస్తున్నాందొరా... మీకాళ్ళచెంతకే ఎందుకు చూసేందుకు చూపుల్ని నిల్పుతాం'' అని మారడు అన్నాడు.

నాగుపాము భయంకర రోషావేశంతో ఉన్నట్లుగా కనబడుతుంది. అటు ఇటు మెడను తిప్పుతూ సురుసురుమంటూ కాలుతున్న వత్తిలాగ బుస్ అంటూ దగ్గరకు వచ్చినోళ్ళమీద పడగవిప్పి కాటేసేందుకు కాసుకొని ఉంది.

మారడు దాన్లోని కోపావేశంను చూసి, ''ఎంతగా బుసగొడుతుందో కదా! దాని ఉచ్ఛ్వాశ నిశ్వాసలు సైతం మనుషులకు తగలకూడదట. దాన్ని శీఘ్రంగా పట్టుకొని

## కవిత్వం

కూలిపోయేది కాదు
కాలిపోయేదీ కాదు
గుండె, గుండెకి
చైతన్యాన్ని అందించి
శ్రీశ్రీలా జీవించేది

## వరద

వాన, మృత్యువులా
ఒళ్ళు, విరుచుకొంది
నది, కలవరంతో
గడపదాటింది
పల్లె లోగిళ్ళలోని
జీవకళ
కొట్టుకుపోయింది

## స్వరంమారింది

విద్యను
మనిషి గెలిచాడు
వివేకం
మనిషిని గెలిచింది
అయినా సరే
మండువా లోగిలి
బ్రద్దలయింది
ఎక్కడో
జీవితం తీగెకు
స్వార్థం
అంటుకున్న జాడ

## ఒక్కనిమిషం

అప్పులు
తప్పుల్లాంటివి
మరీ ఎక్కువైతే
బ్రతుకుని కాల్చే
నిప్పులు

## ఎవడు గొప్ప

వాడు గట్టుమీద
వీడు గట్టుకింద
వీడు తలపైకెత్తి
వాడు తలదించుకొని

ఎస్.ఆర్.పృథ్వి

బుట్టలో వేసుకో మహాశయా'' అంటూ వెంకడివైపుకు చూసి మనవి చేసుకొన్నాడు.

''తాతా... ఒక పని చేస్తావా? పెద్దసారు నాగు పామును పట్టుకొంటే ఒకరూపాయి ఇస్తారట. నేను మరొక రూపాయి కలిపి రెండురూపాయలు నీకు ఇస్తాను. పట్టుకోదాన్ని! భయపడకు... నేనున్నానులే నీచెంత'' అని వెంకడు మారడితో అన్నాడు.

''అయ్యయ్యో మహానుభావా... నీకు శతకోటి దండాలయ్యో దండాలు. ప్రస్తుతం దాన్నొకసారి పట్టి బుట్టలో వేసుకో. నేను మరికొన్ని దినాలు (రోజులు) బతికి ఉండాలని భావించుకొంటున్నా'' అంటూ మారడు మరణదండనకు లోబడినోడిలాగ బెదిరి వెంకడి వద్ద మొరబెట్టుకొంటున్నాడు.

నాగుపాము ఎత్తిన (విప్పిన) పడగను దించకనే అటు ఇటు చూస్తూ 'కస్ హిస్' అంటుంది.

## ప్రేమ ఎప్పుడూ... ఒంటి రెక్కసీతాకోక చిలుక కాదు!

**మౌ**నాన్ని కనురెప్పలతో చప్పరిస్తుంటే
అదృశ్యంలోంచి ఆమె దృశ్యమై
నా కళ్ళలో ఇంద్రధనస్సై వొరుగుతుంది
నిశ్శబ్దంగా శూన్యాన్ని ఆశ్రయిస్తుంటే
మంత్రశబ్దమై నా గుండెలో
గానాన్ని మాయని గాయంగా నింపుతుంది.
ఉదయాస్తమయాల నడుమ జీవితాన్ని నడిపిస్తుంటే
నా చీకటి మూలల్లోకి దూరి నాలో వెలుగై నిలుస్తుంది.
ఆమె ఉచ్ఛ్వాసలోకి గాలినై దిగి నా ఊపిరికి పురుడు
పోసుకున్నాను.
జిలుగు వెలుగుల అక్షరాల్ని గిలకొట్టి కిరణాలతో
జీరాడే కవితాచరణాలను
తెలుగులోకాన ప్రేమతోరణాలుగా వ్రేలాడదీశాను
ఆమె పాదాల క్రింద నీడనయ్యాను పదాల
జాడనయ్యాను
ఆమె ప్రేమ ముందు క్షణాలుగా లక్షల సార్లు
ఓడిపోయాను
అప్పుడు తెలిసింది!
రోజంటే ఇరవైనాలుగు గంటలు కావని
యుగాలు కూడా ప్రేమికులకు సరిపోవని
ఆమె ప్రేమించే సమయం గడియారంలోని
కాలానికి లొంగదని
ప్రేమలేనిదే, జీవితం గుండె గడపలోకి అడుగిడదని
నూతన స్వప్నాలతో తొణికిసలాడే భవిష్యత్ గమనం
స్మృతులకు చోటివ్వదు
ప్రేమదాహం ప్రేమ జలాన్ని మరచిపోవడం జరగదు.
అవును! ఆమె ప్రేమిస్తోంది...
పుట్టినందుకు ప్రేమించడమే ప్రేమింపబడటమే
సార్థకత
అవును! ఆమె ప్రేమను నాకు ధారపోస్తోంది...
గిట్టేవరకు ప్రేమను ఆస్వాదించడమే జీవితానికి
పరిపూర్ణత
అవును! ఆమె ప్రేమిస్తూనే వుంది...
ఎవరూ నాతో మాటాడడానికి వీలులేనంత
నేను ఎవరితోనూ మాటాడకూడనంత
జాలిదయలేని జీవితకాల శత్రుత్వమంత
పరిపూర్ణమైన స్వార్థంతో కసితో ప్రేమిస్తోంది
నాలోని ఓ చిన్ని క్షణాన్ని కూడా తను వదలదు
నా సర్వం సహా తనకే చెందాలనే తపనకు తిరుగే
లేదు
తనలో నేను లేని క్షణం అగుపించదు
నను ప్రేమించని సమయం ఆమె జీవితకాలానికే లేదు
ఆమె హృదయంలో నేనో అస్తమించని ఉదయాన్ని
ఆమె తన సర్వస్వం నా దోసిళ్ళలో పోసిన యోగిని
ఆమె ఎదల నడుమ నా ఊపిరి జీవనదిప్రవాహం
పెదాలపై నేనో తరిగిపోని తిరుగులేని దరహాసం
ఆమె శరీరం అగ్నిగుండ ప్రకాశం
నగ్నమైన నా దేహానికి నిత్యప్రవేశం
తపనతో మా తనువులు తడవని ప్రదేశాలు లేవు
మా అనుభూతులకు జ్వలించని అవయవాలు లేవు
ఒకే కాలం ఆరు ఋతువులుగా విడిపోవడం లోక
గమనం తీరు కదా!
ఒకే ఒక జన్మలోనే అనేక కాలాలుగా జీవితాన్ని
ప్రేమించడం అద్భుతం కాదా!
ఎన్నిసార్లు పనికిరాని నా బాహ్య ప్రపంచాన్ని
బలితీసుకుందో
అన్నిసార్లూ నను తన కౌగిలిలోకి తీసుకుంది
అడుగుతీసి అడుగేస్తానో లేదో నేనడుస్తున్న
రహదారితానే అయింది.
ఆమె తన మాటలకు పదును పెట్టిందంటే
నా నిర్లక్ష్యాన్ని కూడా ప్రేమించడమే!
నిరంతరం నాపైనే గురిపుంచిందంటే
నా జీవితాన్ని ప్రతిక్షణం సరిచేయడమే!
అవును! అన్నీ తానై తాను నాలో వుంది
అంతా నేనై తనలో నేనున్నాని తెలిసింది
పూవులేని మొక్కలపై తుమ్మెదవాలదు
సూర్యచంద్రులు లేని నాడు చుక్కలతో ఆకాశం
వెలుగు సంతరించుకోదు
ప్రేమ ఎప్పుడూ... ఒంటిరెక్క సీతాకోకచిలుక కాదు

**వై.శ్రీరాములు**

''ఏంటి దొరా... ఇది సాధారణమైన పామైతే కాదు. అసలు సిసలు నాగుపాము. పడగమీదున్న గీరలను చూడండి. ఒకే ఒక గీత ఉంది. అందుచేత దీన్ని ఇక్కడి వరకూ పిల్చేందుకు నా హృదయంలో ఉన్న ఊపిరంతా ఆవిరైపోయింది. ఒక గంట ఆపకుండా నాదస్వరం ఊది కష్టపడ్డాను దొరా! పట్టుకొన్న మీదట మీరు చౌకాసి (గీసిగీసి) బేరం చెయ్యొద్దు. ఐదు రూపాయల ఇనామ్ ఇవ్వాలి'' అంటూ వెంకడు నావైపు తిరిగి అంటున్నాడు.

అతనిప్పుడు బ్లాక్‌మెయిల్ చేస్తున్నోడిలాగ మాట్లాడిన దాన్ని చూసిన నాకు అతనిమీద పిచ్చికోపం వచ్చింది. ''అతంతా కాదు. ఒక రూపాయి అని చెప్పిన మీదట ఒక రూపాయే'' అన్నాను.

''అలాగైతే ఒక పని చేయండి దొరా... నా నడుంకు నాగమణి ఉంది. అదుంటే పాము నెమ్మదిస్తది. మీరే పట్టుకోండి దాన్ని. నాకు ఒక నయాపైసా ఇవ్వకండి. ఏమైనా ఎక్కువ తక్కువ అయితే నేను ఉన్నానుకదా'' అన్నాడు వెంకడు.

అతనిమీద అనుమానం పెట్టుకొని రేగిందానికి దెబ్బకు దెబ్బ తీర్చుకొనేందుకు ఈరీతిగా వేదిస్తున్నాడనేది నాకు స్పష్టమైంది.

''అడవిలో ఉన్న పాముకు నాదస్వరం ఊది, ఇంటి చెంతకు పిల్చి, ఇప్పుడు దాన్ని ఐదురూపాయలు ఇస్తేనే పట్టుకొంటానని బేరం (డిమాండ్) చేస్తున్నావా? పాముల్ని పట్టుకొంటానని బేరం చేసినోడివి నువ్వా నేనా? మంచిగా దాన్ని పట్టుకో...'' అన్నాను నేను.

''ఏంటి దొరా... దాన్ని పట్టుకొనేందుకు వెళ్తే మీరు బతికేది సరే. మరి నా ప్రాణమో... మనుషుల ప్రాణంకు ఐదురూపాయల విలువ లేదా? మీ ప్యాంట్‌ను తడిమితే ఇటువంటి ఐదు రూపాయల నోట్లు నూరు రాలిపడవా'' అంటూ కొద్దిగా 'ఎ' సర్టిఫికేట్ సినిమాను చూపుతాను అన్నోడిలాగ మాట్లాడాడు వెంకడు.

పాము పడగెత్తే మెల్లమెల్లగా వెనక్కి వెళ్ళసాగింది. అక్కడ్నుంచి కొద్ది దూరానే మాకట్టెలరాశి ఉంది. ఈ పాము ఆ కట్టెల రాశిలోకి జొరబడ్తే, మారడు ప్యారడు మరిక కట్టెల్ని వంకటని తెచ్చేందుకు దాని (ఆ రాశి) దగ్గరకు వెళ్ళేది లేదు. వెంకడు పాము పడగనీడలోనే కూర్చుని బేరమాడుతున్నాడు. నేను ఇతడ్ని పరీక్షించేందుకు వెళ్ళిందే తప్పైందని భావించసాగాను. సత్యాన్వేషణ కొద్దిగా దుబారి అయినట్లుగా ఉందని అనిపించింది.

''చూడండి దొరా... పాము వెనుదిరిగి వెళ్తుంది. పిల్చిన పాము భయపడి మరిక వెనుదిరిగి వెళ్ళిన మీదట మీరు నాకు నూరు (వంద రూపాయల్ని) ఇచ్చినా అది నా చెంతకు వచ్చేది, దొరికేది లేదు. నేను సాయంత్రం వరకూ నాదస్వరం ఊదినా వచ్చేది లేదు. ఐదు రూపాయల ముఖంను చూడకండి'' అన్నాడతను.

అతని మాట చివరి ఎచ్చరికగా ఫైనల్ బెల్లులాగ నాకు వినిపించింది.

''ఏంటి... మొత్తానికి డబ్బునుంచే బతికేవాడిలాగ ప్రవర్తిస్తున్నావు. సరేసరే... ఇస్తానులే... పట్టుకోదాన్ని'' అన్నాను. వెంకడు దాని మెడను కర్రతో నొక్కి దాని తలను పట్టుకొన్నాడు.

ఆ పామును పట్టుకొనేందుకు వెంకడు ప్రయత్నిస్తుంటే అది పడగను మరింతగా రోషంతో ఎత్తుతూ, బుసపెడుతున్న విధంను చూసిన నాకు చెమటలు పట్టినవి. బుట్టలో కోరల్ని పీకి పడేసిన పాములకు, ఈ పామునడవడికకు అజగజాంతర వ్యత్యాసం ఉంది నాకు కనబడింది.

ఆ పామును పట్టుకొన్న మీదట దాని ఒంటిమీద ఇష్టం వచ్చినట్లుగా కరిచిన అడవి చీమల్ని చూపిస్తూ, ''చూడండి దొరా... కనికట్టు, సాకిన పాము, అలాగు ఇలాగు నోటికొచ్చినట్లుగా అంటూ ఎవరెవరో అన్న మాటల్ని విని, నమ్మి నామీద అరిచారు కదా నిర్దయగా!'' దీని ఒంటిమీద అడవిచీమలు కరిచింది ప్రత్యక్షంగా మీకు కనబడట్లేదా?'' అంటూ వెంకడు తన నడుంకు వేలాడుతున్న చాకును బయటకు తీసి, ఆ పాము నోట్లో దాగియున్న విషం కోరల్ని లాగేసి (పీకి) మాకు చూపిస్తూ అటెటో విసరేశాడు.

ఆవేళే మళ్ళీ ఇంటినుంచి కొంచెం దూరంలో పెద్ద కట్లపామును పట్టాడు. కట్లపాములు స్తబ్దుగా ఉంటవి. మిగిలిన పాములులాగ మనుషుల అడుగుల సవ్వడికి అవి పారిపోయేది లేదు. దాన్ని తొక్కేవరకూ అది పడుకొనే ఉంటది. అది కరిస్తే ప్రాణుల కాళ్ళు తొందరగా కుళ్ళిపోతవి.

వెంకడు ఆ కట్లపామును పట్టుకొని, దాని కోరల్ని పీకుతుంటే అది పటపట తోకను కొట్టుకొంటూ విలవిలలాడుతుంది. అప్పుడు దానికడుపునుంచి చిన్న చిన్న పాము పిల్లలునోటి నుంచి బయటకు రాలిపడుతున్నవి. పాములన్ని గుడ్లను మాత్రమే పెడతవని తెలిసియున్న నాకు ఈ దృశ్యంను చూసిన మీదట ఆశ్చర్యమైంది.

వెంకడు, ''ఆ కట్లపాము పిల్లల్ని తన కడుపునుంచే కంటదని, అది కన్నప్పుడు ఆ పాము పిల్లలు ఒక రకమైన సప్పుల్లను చేస్తవని, ఆ సప్పుళ్లను విని కెంబూత పక్షి వచ్చి పిల్లల్ని వదిలి మిగిలిన పాము పిల్లలన్నిట్నీ తింటదని చెప్పాడు మాకు.

కెంబూత పక్షి పాము పిల్లల్ని వేటాది తినేదాన్ని మునుపు నేను చూశాను. అయితే తింటూ రెండు పాముల్ని వదిలిపెట్టేది మొదలైన విషయాలు వెంకడిలోని కల్పనగా ఉండొచ్చు.

మారడైతే ఆ కట్లపాము కడుపు నుంచి రాలిపడిన ఆ పాముల్లిల్ని చూసి ''అయ్యయ్యో! ఇంత సంఖ్యలో ఉన్న ఈ పాము పిల్లలు క్షేమంగా బతికితే ఒక ఊరు మొత్తం పాడుచేసేందుకు వాటికి ఒకరోజు తక్కువగా పట్టుతది. థు... థూ... దీని సంతానం ఆపడుగాను...'' అని తిడితూ ఒక కర్రను పట్టుకొని ప్యారడితో కల్సి వాటిని చంపాడు.

''నువ్వు పట్టుకొన్న పాముల్ని ఏమి చేస్తావు? అని వెంకడ్ని అడిగాను. ఎందుకంటే పాముల్ని పట్టేదే అతని వృత్తి అయినందున, ఆ పట్టిన పాములన్నిట్నీ అతను ఎక్కడో వదిలేస్తాడనే అనుమానం నాలో ఉంది.

ఆ పాముల్ని అతను కొన్నిరోజులు తన చెంతే ఉంచుకొని, వాటి నోట్నుంచి విషం అంతా తీసి భద్రపరుచుకొంటాడట. అలా సేకరించిన విషాన్ని కోయం బత్తూరు చెంత ఎవరో సాధువుకు అమ్ముకొంటానని అతను చెప్పాడు. ఆ తర్వాత వాటిని చంపి, చర్మాన్ని వలిచి మిగిలిన మాంసంను దాసరపాముకు ఆహారంగా ఇస్తాడట.

వెంకడు ఐదు రూపాయల ఇనామ్ సమేతంగా డబ్బును నా నుంచి వసూలు చేసుకొని వెళ్ళిపోయాడు. అతనికి అంత పెద్ద మొత్తంలో డబ్బు దొరికింది చూసిన మారడి కడుపులో డుకుడుకు మొదలైంది.

వెంకడు వెళ్లేవరకూ చకారం (ఆక్షేపణ) ఎత్తకనే స్తబ్దుగా ఉన్న మారడు, అతను వెళ్ళిపోయిన తక్షణమే ''ఆ దొంగ భాడకోవ్ చేసిందంతా మొత్తానికి కనికట్టే. మీ అంతోళ్ళ (శ్రీమంతుల)వద్ద డబ్బు పీక్కొనేందుకే ఇదంతా'' అన్నాడు వ్యంగ్యంగా.

''మరైతే డబ్బు ఇస్తాను, పామును పట్టుకో అని చెప్పాడు కదా వెంకడు నీతో నువ్వెందుకు పట్టుకోలేదు వాట్ని?''

''థు... థూ..., వేయి రూపాయల ఇస్తానన్నా నేను మాత్రం పామును ముట్టుకొనేది (పట్టుకొనేది) లేదు'' అని అన్నాడు మారడు. అతనిలో వెంకడిమీద అసహనం ఎందుకనేది అతనికి తెల్వదు కదా!

ఇదంతట్నీ పరీక్షగా చూసి, వెంకడు పట్టుకొన్నవి అడివిలోని కొత్త కొత్త పాములే అని దృఢం చేసుకొన్న మీదటా ఏదో రహస్యమైంది వెకండిలో దాగియున్నది నాకు కనబడసాగింది.

మేము ముగ్గురం కళ్ళలో కళ్ళుపెట్టి చూస్తున్నా, ఆ గోధుమ రంగు నాగుపాము నా కాళ్ళదగ్గరుంది మాకల్ళకే కనబడలేదు కదా! అది కూడా నా కాళ్ళముందే ఏ అలికిడి చేయకనే వచ్చింది ఎలాగున? అతను (వెంకడు) పాము కనబడినప్పుడు చేసిందంతా ముందస్తు ప్రణాళికతో ఉన్న నాటకంలాగా ఉందా? ఇదంతా కేవలం ఆకస్మికమా లేక

కాకతాళీయమా?

వెంకడు వెళ్ళిపోయిన మీదట అతను, పామును పట్టుకొనే విధమీద ఫోటోలను తీయాలని అనుకొంది జాపకంకు వచ్చింది. వెంకడితో నడిచిన రంప రాద్ధాంతంలో ఫోటోల్ని తీసేదాన్నే మర్చిపోయాను మూర్ఖుడి లాగ.

❖ ❖ ❖

మూడు నెలల తర్వాత ఇంకేంటి వానలు మొదలైతవి అనే సమయంలో ఏదో దార్లో వెంకడు మళ్ళీ నాకు కనిపించాడు. అతనితో పామును పట్టేటప్పుడు ఫోటో తీయాలని, అందుకని మరలా మరోసారి మా ఎస్కే రమ్మని చెప్పాను. ఫోటోల్ని తీసే విధానంలోని కళ, శ్రమ, ఉద్దేశం అతనికేమి తెల్వదు. అలాగున అడిగిన తక్షణమే అతను దిగులుపడుతూ ''అదొకటి మాత్రం వద్దు దొరా'' అని అన్నాడు.

అలాగున నిరాకరించేందుకు అతనిలో ఏదో ఉండొచ్చు! నా నుంచి అన్ని పరీక్షలకు సంతోషంగా ఒప్పుకొంటుండే ఇతను, ఇప్పుడెందుకు ఈ ఫోటో తీసేదాన్ని వద్దంటున్నాడు. దొరికాడులే దొంగ అని అనుకోసాగాను.

''ఒసోస్ వెంకా... నీలో ఏదో మోసం ఉంది. లేకపోతే అదెందుకు ఫోటో తీసేది మాత్రం వద్దంటావు?'' అని గదిరాను.

''మోసం లేదు ఏమి లేదు దొరా... ఫోటో తీస్తే మాత్రం అది (పాము) చనిపోతది. అందుకే వద్దంటున్నాను''

నాకిప్పుడు అతని సమాధానం మరింత ఆశ్చర్యంను కలిగించింది. ''ఏంటి విషయం'' అని అడుగగా ''అదొక పెద్ద కథ సార్'' అంటూ ఆ దార్లోనే ఒక గంట సవిస్తారంగా చెప్పాడు నాకు.

వెంకడు 'కుదురే ముఖ' సంతలో యథాప్రకారం దాసరపామును పక్కన పెట్టుకొని వేర్లను, తాటలను (చెట్ల బెరడ్లను) అమ్ముతున్నాడు. అన్ని సాధారణ రోజులన్నట్లే ఆరోజు వెంకడి దినచర్య నడుస్తుంది.

ఎవరో హళెబీడు బేలూరులకు బయల్దేరిన యాత్రికులు (టూరిస్ట్‌లు) అదే దార్లో వచ్చారు. వెంకడు వేలాడదీసిన ఆ పాము చర్మాల్ని చూసి వాటిని కొందామనో లేకపోతే బాగా దగ్గరగా చూద్దామనో అతనివద్దకు చేరారు.

ఆ వచ్చినోళ్ళలో ఒకరి మెడలో కెమేరా వేలాడుతుంది. వెంకడు పామును ఆడిస్తుంటే ఫోటో తీస్తానని అందుకు డబ్బు ఇస్తానని అతను తెలిపాడు.

వెంకడు బుట్టకున్న మూతను తీసి దాన్లోపల చుట్లు చుట్లుగా చుట్టుకొని పడివున్న నాఉపామును గుచ్చి, మీటి అది పడగను ఎత్తేటట్లుగా చేసి దానెదురు నాదస్వరం ఊదాడు.

ఫోటోగ్రాఫర్ వివిధ భంగిమలలో (కోణాలల) ఎన్నో ఫోటోల్ని తీసినమీదట, చుట్టుకొని పడుకొన్న దాసర పామును కొద్దిగా ఆడించమని అడిగాడు. వెంకడు అది మొద్దుపాము అని, నాదస్వర సంగీతంకు అది తలను ఆడించేది లేదని చెప్పాడు.

ఫోటోగ్రాఫర్‌లో ఎలాగైనా ఆ దాసరపాము జతగా వెంకడి ఫోటోను తీసే ఆపేక్ష ఉంది. అందుకని వెంకడితో దాన్ని (దాసరపామును) టవెల్ భుజాలమీద వేసుకొనే రీతిగా భుజాలమీద వేసుకొని ఠీవిగా నిలబడు ఆ భంగిమను ఫోటోగా తీస్తానని చెప్పాడు. వెంకడు దాన్ని భుజాలమీద వేసుకొని నిలబడ్డాడు.

ఫోటోగ్రాఫర్ దగ్గరలో దూరాన నిలబడి ఏవైపు (యాంగిల్) నుంచి తీసేదుందని పరీక్షిస్తుంటే, భుజాల మీదున్న పాము అక్కడ్నుంచి జారుతూ వెంకడి చంకల నుంచి వీపు వెనక్కి పాకింది. నడుం చుట్టూ పెనవేసుకొంది ఎన్నోసార్లు భుజాలమీద దాన్ని వేసుకొన్న వెంకడు ఫోటోగ్రాఫర్ రెడి అయినప్పుడు, దాన్ని మరలా సరిగా భుజాలమీద కూర్చోబెట్టుకొంటానులే అని మిన్నకుండిపోయాడట.

ఆ దాసరపాము చక్కగా మెల్లగా పాకుతూ వెంకడి ముందున్న రొమ్ము భాగంకు వచ్చింది. వెంకడి వంటి చుట్టూ ఒక రౌండ్ పూర్తైందో లేదో దబక్కనే ఉక్కు బలంతో అతని కుడిచేతిని చేర్చి భయంకరంగా బిగిసి పట్టుకొంది ధృతరాష్ట్రుడి కౌగిలిగా. ఇదంతా క్షణాలలోనే జరిగిపోయింది.

దాని బిగిపట్టులోని ఒకే ఒక పట్టుకు (కౌగిలికి) వెంకడిలోని శ్వాసకోశంలో ఉండే ఊపిరంతా బయట కొచ్చి, కేకల్ని, అరుపుల్ని, రక్షించమంటూ అనేందుకు సైతం వెంకడి రొమ్ములో ఊపిరి లేదు. చుట్టూ గుంపైనోళ్ళంతా వెంకడికి మూర్ఛరోగం ఉండొచ్చని అనుమానిస్తున్నారు తప్పితే అతని వంటిమీద ముగ్గంగా పెనేసుకొని పాకుతున్న పాములోని మృత్యుబంధంలో అతను చిక్కుకుపోయాడని ఊహించేందుకు ఆ జనంలో సాధ్యం కాలేదు.

ఆ జనంకు గుర్తైనా కబంధ రాక్షసుడిలాగ బిగిపట్టుతో బిగించి పట్టుకొన్న ఆ పాము కౌగిలి నుంచి అతడ్ని విడిపించేందుకు వాళ్ళకు సాధ్యపడుతదో లేదో చెప్పేందుకు కుదిరేదిలుద.

వెంకడు మూర్ఛరోగి అన్నట్లుగా దభాల్నే క్రిందపడి కాళ్ళను కొట్టుకొంటున్నాడు. అతని నోటి నుంచి నురుగు బయటకొస్తుంది. అతని దొర్లు ఆటకు పాము బుట్టల మీద కప్పియుంచిన మూతలు బయటపడి ఆ బుట్టల లోపలున్న ఐదారు నాగుపాములు బయటకు వచ్చినవి. చుట్టూ నిలిచినోళ్ళందరూ బయటపడిన ఆ పాముల్ని చూసి భయంతో ఆ స్థలాన్ని ఖాళీచేసారు.

వెంకడు ఒంటరోడైయ్యాడు. దాసరిపోయి అతని ప్రాణంను పిండుతుంది. వెంకడిలో కళ్ళు శాశ్వతంగా మూసుకుపోయే ముందు ఎడంచేతినుంచి నడుంలో దాబెట్టుకున్న చాకును తీసి చివరి ప్రయత్నంలోని ఆత్మ రక్షణ అన్నట్లుగా దాని కడుపును చీరిందొకటే అతనిలో జ్ఞాపకంగా ఉంది.

వెంకడు పాము తలను గాని, దాని గొంతును గాని వెతికి గుర్తించే స్థితిలో లేడు ఇప్పుడు. వెంకడు కత్తితో దాని కడుపును చీరినా (చీల్చినా) ఆ దాసరిపాము తన బిగిపట్టును తక్షణమే సడలించలేదు.

అయితే దాని పేగులన్నీ బయటకు వచ్చేటట్లుగా చాకుతో వెంకడు చీల్చినందున ఆ పాము కౌగిలి నిధానంగా తేలికపడింది.

వెంకడితో మరలా ప్రజ్ఞ వచ్చినప్పుడు దాసరపాము తన కడుపులో గుచ్చుకున్న చాకు సమేతంగా దారిపక్కనున్న తోట కంచెనుంచి లోపలికి జొరబడేందుకు వెళ్ళి, ఆ చాకు ఆ కంచెకున్న మొద్దుకు అడ్డుగా తగిలి ఆపేసినందును అది ఇక ముందుకే పోలేక క్షతగాత్రుడిలాగ నిలిచి ఊపిర్ని వదిలింది.

నాతో తన ఈ కథనంతా వెంకడు చెపుతుంటే హఠాత్తుగా ఎన్నో సంవత్సరాల క్రితం వెంకడి ధర్మపత్నికి సంబంధించిన నిగూఢమైన సావు (మరణం) గుర్తుకొచ్చింది.

ఆమె గుడారం లోపల చనిపోయి పడివుంది. గూటంకు చుట్టుకొని స్తబ్ధుగా పడియున్న దాసరపాము, వెంకడిమీదే అనుమానపడుతున్న జనం... ఈ చిత్రాలన్నీ ఒకటొకటిగా నా మనః పటంలో (మైండ్)మీద సుడులు సుడులుగా తిరుగుతున్నవి.

నిగూఢమైన ఆమె చావుకూ ఈ దాసర పామే కారణమై ఉండొచ్చని యోచించగా, నా సందేహం మరింతగా బలపడింది.

గొప్పోళ్ళ చంకలో సెగ (వేడి) గడ్డ జనించినా జనం చంకలు కొట్టుకొంటూ గొప్పగా చెప్పుకొంటారు కదా! అదే కటిక దరిద్రంతో పర్యావరణంకు అనుగుణంగా జీవించే ఎన్నో జాతుల జన జీవనంను గుర్తించి, తెలుసుకొన్నోళ్ళు ఎంతమంది ఈ నవనాగరిక సమాజంలో ఉన్నారో విజ్ఞులైన పాఠకులారా... మీరే చెప్పండి! ✱

❖ ❖ ❖

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉండే గ్రంథాలయం నుంచి కన్నడ భాషలో దివంగతులైన పూర్ణచంద్ర తేజస్విగారు రచించి 'పరిసరదకతెగళు' అనే పుస్తకం నుంచి ఈ కథను తెలుగు అనువాదంకు స్వీకరించాను.